بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 25.10.2024 (Telugu)**

## బనూఖురైజ యుద్ధ నేపథ్యంలో
## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 25.10. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. బనూఖురైజ వాగ్దాన భంగం చేసినందున అహ్జాబ్ యుద్ధం తర్వాత వారి కోటలను ముట్టడించడం జరిగింది. తద్వారా ముస్లింలకు నష్టం కలిగించడం, వాగ్దాన భంగంనకు శిక్షించాలని భావించబడెను. ఇదే ప్రస్తావన జరుగుతుండెను. దీని మరిన్ని వివరాలు ఇట్లు గలవు. ముట్టడి తీవ్రమైనప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయాల వలన బనూఖురైజ తమ కోటల నుండి దిగి వచ్చిరి.

ముట్టడి 14, 15 లేదా 25 రోజులని వివిధ కథనాలు గలవు. వివిధ కథనాలను ఆధారం చేసుకొని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఈ ముట్టడి వ్యవధి సుమారు 20 రోజులని వివరించారు. ఈ తీర్పులో హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి)ను న్యాయమూర్తిగా నియమించబడెను. యూదులను బంధించాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం వలన వారిని తాళ్లతో బంధించబడెను. స్త్రీలను, పిల్లలను విడదీసిరి. వారి కోటల నుండి 15 వందల ఖడ్గాలు, 300 రక్షణ కవచాలు, రెండు వేల బర్ఛీలు, 15 వందల చర్మ ఢాలులతో పాటు చాలా పాత్రలు లభించెను. ఇంకా ఒంటెలు, పశువులు కూడ లభించెను. ఇవన్ని కూడబెట్టబడెను. ఔస్ తెగ నాయకులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనిరి. బనూఖురైజ మా మిత్ర పక్షం. మీరు వారిని మా కొరకైనా క్షమించండి. వారి బలవంతం వలన వారి గురించి తీర్పు చెప్పుటకు మీలోనే ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించుటకు మీరు సంతృప్తి చెందుతారా? అని అడిగిరి. వారు ఆమోదించడంతో ఈ సమస్య హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి)కు అప్పగించబడెను. మరో కథనం ప్రకారం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా అనుచరులలోని ఎవరినైనా మీరు ఎన్నుకోవచ్చును. వారు హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి)ను ఎన్నుకొనిరి. హజ్రత్ సాద్ (రజి)

ఔస్ తెగ నాయకులు. బనూ ఖురైజకు మిత్ర పక్షంగా ఉండిరి. అప్పుడు వారిట్లు భావించిరి. ఈ సమస్య మన చేతిలో ఉన్నది. అరబ్ ఆచారం మేరకు హ॥జ్రత్ సాద్ (రజి) తమ మిత్ర పక్షం కొరకు కొంత వెసులుబాటు చేస్తారు. కాని హ॥జ్రత్ సాద్ (రజి) పవిత్ర, వినమ్ర హృదయం అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ బంధువులు, సంప్రదింపులన్నిటి కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉండిరి.

హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఈ విషయం గురించి ఇట్లు వ్రాసిరి. ఔస్ తెగ లోని కొందరు వ్యక్తులు హ॥జ్రత్ సాద్ (రజి)తో గట్టిగా ఇట్లు వేడుకొనిరి. ఖురైజ మన మిత్ర పక్షీయులు. ఖజ్రజ్ తెగస్తులు తమ మిత్ర పక్షీయులైన బనూఖైన్‌ఖా వారితో మృదువుగా వ్యవహరించిరి. కావున మీరు కూడ ఖురైజతో వెసులుబాటుగా వ్యవహరించండి. వారికి కఠిన శిక్ష విధించకుము. సాద్ బిన్ ముఆజ్ (రజి) మొదట మౌనంగా వారి మాటలను వింటూ ఉండిరి. వారి మాటలు ఎక్కువైనప్పుడు వారితో ఇట్లనిరి. ఇప్పుడు నీతి, నిజాయితిగా వ్యవహరించాల్సిన సమయమిది. కావున ఖండించు వ్యక్తి ఖండనను లెక్క చేయరాదు. ఈ సమాధానం విని ప్రజలు మౌనం పాటించిరి.

హ॥జ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి) ఇరు పక్షములు తన నిర్ణయాలను అంగీకరిస్తారనే వాగ్దానం తీసుకున్న తర్వాత తన తీర్పు ఇట్లు వినిపించిరి. బనూఖురైజ యుద్ధ వీరులను హత్య చేయవలెను. వారి స్త్రీలు, పిల్లలు బంధించబడవలెను. వారి ధనము ముస్లింలలో పంచిపెట్టవలెను. ఈ తీర్పును విని నిస్సంకోచంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. لَقَدْ حَكَمْتَ بِحُكْمِ اللهِ అనగా నీ తీర్పు దైవ నిర్ణయం ప్రకారం గలదు.

ఈ పదాలతో వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్ధేశమేమనగా బనూఖురైజ గురించి ఈ తీర్పులో స్పష్టంగా దైవ అభిలాష ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకే వారి సల్లల్లాహు అలైహి వసల్లం దయాగుణం ఆపలేకపోయెను. ఒక కథనంలో ఇట్లు గలదు. హ॥జ్రత్ సాద్ (రజి) తీర్పు గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇదే తీర్పు గురించి వేకువజామున దేవదూత నాకు సమాచారం అందించెను. హ॥జ్రత్ సాద్ (రజి) తీర్పు తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుల్‌హజ్జ 9వ తేదీన మరొక కథనం ప్రకారం జుల్ హజ్జ 7వ తేదీన గురువారం మదీనాకు తిరిగి వచ్చిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం మేరకు ఖైదీలను మదీనాలో హ॥జ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) ఇంట్లో మరియు స్త్రీలను, పిల్లలను హ॥జ్రత్ రమ్లు బిన్తె హారిస్ (రజి) ఇంట్లో బంధించబడిరి. అనుచరులు బనూఖురైజ ప్రజలు భుజించుటకు సంచుల కొద్ది ఫలములు తీసుకొని వచ్చిరి. ఇంకా ఇట్లు వ్రాయబడెను. యూదులు రాత్రంతా ఫలములను

తినుటలో నిమగ్నమై ఉండిరి. హజ్రత్ సాద్ (రజి) తీర్పుపై ఇతరులు, విమర్శకులతో పాటు పలువురు కొన్ని సార్లు వారు సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజపై దౌర్జన్యం చేశారని మన యువకులను మోసం చేస్తారు. దీనికి ఒక స్పష్టమైన సమాధానం ఏమనగా ఈ తీర్పు వారు సల్లల్లాహు అలైహి వసల్లం వెల్లడించనే వెల్లడించలేదు. అల్లాహ్ తఆలా ఈ తీర్పు వారి మిత్ర పక్షంతో చేయించెను. ఇందులో కూడ వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో గట్టి వాగ్దానం తీసుకోబడెను.

ఈ సందర్భంన వారు స.అ.స విచారంతో ఇట్లనిరి. لَوْ اٰمَنَ بِيْ عَشَرَةٌ مِّنَ الْيَهُوْدِ لَاٰمَنَتْ بِيَ الْيَهُوْدُ అనగా యూదులలోని పది మంది ప్రభావశీలురైన వ్యక్తులు నన్ను విశ్వసించినా ఈ జాతి మొత్తం విశ్వసించునని నేను ఆశించితిని. తద్వారా ఈ జాతి దైవ శిక్ష నుండి తప్పించుకునేది.

రెండవ రోజు ఉదయం హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ (రజి) తీర్పు పాటించవలసి ఉండెను. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా దగ్గర్లోనే కూర్చొనిరి. తీర్పును పూర్తి చేస్తున్నప్పుడు ఏదైనా ఆదేశం ఇవ్వవలసి ఉన్నచో వెంటనే ఇవ్వవచ్చునని ఇలా చేసిరి. హజ్రత్ సాద్ (రజి) తీర్పు గురించి న్యాయవ్యవస్థ తరహాలో వారి సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద విజ్ఞప్తి చేసే అవకాశం లేకుండెను. కాని ఒక రాజు లేదా ప్రభుత్వ అధ్యక్షుని స్థానంలో ఒక వ్యక్తి గురించి ప్రత్యేక కరుణతో కూడిన విజ్ఞప్తి తప్పక వినే అధికారం కలిగి ఉండిరి.

దయాగుణం వల్లనే నేరస్తులను విడి విడిగా ఒంటరిగా హత్య చేయాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అనగా ఒకరిని హత్య చేస్తున్నప్పుడు మరొక నేరస్తుడు చూడకూడదు. హుయ్యి బిన్ అక్తబ్ బనూ నజీర్ నాయకుడు వచ్చినప్పుడు వారి సల్లల్లాహు అలైహి వసల్లం వైపు చూసి ఇట్లనెను. ఓ ముహమ్మద్! నేను నిన్ను ఎందుకు వ్యతిరేకించాననే విచారం నాకు లేదు. కాని ఎవరైతే దేవుణ్ణి వదిలేస్తారో వారిని దేవుడు కూడ వదిలేస్తాడు. ఇది అతని ఆదేశం, నిర్ణయమే. ఇలాగే కాబ్ బిన్ అసద్ ఖురైజ నాయకుడు హత్య చేయు స్థలానికి వచ్చినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం సంజ్ఞతో ఇస్లాం స్వీకరించాలని సూచించిరి. అతడిట్లు సమాధానమిచ్చెను. ఓ అబుల్ ఖాసిమ్! నేను ఇస్లాం స్వీకరింతును. కాని మృత్యువు భయంతో ఇస్లాం స్వీకరించాడని ప్రజలందురు. అందుకే నేను యూద మతస్తునిగానే చనిపోతాను.

ఈ యుద్ధం వలన లభించిన శత్రు సామాగ్రిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో పంచి పెట్టిరి. కొందరు స్త్రీలకు కూడ భాగం ఇవ్వబడెను. ఖైదీల గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) వివిధ చరిత్ర పుస్తకాలను పరిశోధించి ఇట్లు వ్రాశారు. కొన్ని కథానలతో తెలుస్తున్నదేమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని నజద్ ప్రాంతానికి

పంపిరి. కొందరు నజ్దీ తెగలు వారి నష్టపరిహారం చెల్లించి వారిని విడిపించుకొనిరి. ఈ నగదుతో ముస్లింలు యుద్ధ అవసరాల దృష్ట్యా అశ్వములు, ఆయుధాలను కొనుగోలు చేసిరి. ఇలా జరిగి ఉండ వచ్చును. ఎందుకనగా నజ్దీ తెగలు బనూ ఖురైజకు మిత్ర పక్షంగా ఉండిరి. కాని సరియైన కథనాలతో తెలుస్తున్నదేమనగా ఆయా ఖైదీలు మదీనాలోనే ఉండిరి. గత ఆచారం ప్రకారం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా ఖైదీలను వివిధ అనుచరుల పర్యవేక్షణలో పంచి పెట్టిరి. వీరిలోని కొందరు తమ నష్టపరిహారం చెల్లించి విడుదలైరి. మరికొందరిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం నష్టపరిహారం తీసుకోకుండానే ఉపకారంగా వదిలి పెట్టిరి. వీరు క్రమేణ సత్ప్రవర్తనతో ప్రభావితమై స్వయంగా ఇస్లాం స్వీకరించారు.

ఈ సందర్భంన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ఆదేశం వారి స.అ.స. ఎంతటి విశాల కరుణ, స్త్రీల కొరకు ఉపకారంగా ఉండెననగా ఇది స్వర్ణక్షరాలతో వ్రాయగలది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. పంచిపెట్టబడిన లేదా విక్రయించబడిన స్త్రీతో చిన్న అమ్మాయి లేదా అబ్బాయి ఉంటే యవ్వన దశకు చేరనంత వరకు అతని తల్లితో అతణ్ణి విడదీయ రాదు. ప్రపంచ దయాసాగరుని ఆచరణ, స్త్రీలు, ఖైదీలు, తమ వ్యతిరేకులపై ఉపకారం ఇంతగా ఉండెను. కాని నేడు ముస్లింల పరిస్థితి ఎలా ఉన్నది. అల్లాహ్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరున ప్రజలను ఇంటి నుండి వెల్లగొట్టుతున్నారు, బయటికి పంపిస్తున్నారు, హత్య చేస్తున్నారు. దీని ఫలితంగా ముస్లింలు తమ గౌరవంను కోల్పోతున్నారు. అల్లాహ్ తఆలా ఈ ముస్లింలకు కూడ సద్బుద్ధి, తెలివితేటలను ప్రసాదించుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*